RNI No - APTEL/2022/81596

janodaya

# జనోదయ

కరీంనగర్ గురువారం 07.05.2026 సంపుటి : 03 సంచిక : 145 పేజీలు : 08 వెల : రూ.5

Karimnagar Thursday 06.05.2026 Volume: 03 Issue 145 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190
జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Regd No. 914/2015
JSS
Journalists Sankshema Sangam
JOURNALISTS SANKSHEMA SANGAM
TELANGANA ANDHRAPRADESH
TRADE UNION
మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి

# ప్రభుత్వం కట్టుబడి ఉంది

- జర్నలిస్టులు నిజనిర్ధారణ వార్తలనే నివేదించాలి
- త్వరలోనే జర్నలిస్టుల ఇంటి స్థలాలపై సీఎంప్రకటన
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



జనోదయ : **హనుమకొండ**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.హనుమకొండ లోని ఆదర్శ లా కాలేజీలో ఆదివారం జర్నలిస్టుల సంక్షేమ సంఘం(జే ఎస్ ఎస్. రిజిస్టర్ నెంబర్ 914/2015) రాష్ట్ర ప్రథమ సదస్సు రాష్ట్ర అధ్యక్షులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ..జర్నలిస్టులు వార్తలు రాసేముందు క్షేత్ర స్థాయిలో పరిస్థితులను నిర్ధారణ చేసుకొని వార్తలను నివేదించాలి అని సూచించారు. హనుమకొండలో జర్నలిస్టుల విషయంపై ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లుగా తెలిపారు. హైదరాబాదులో జర్నలిస్టుల ఇంటి స్థలాల విషయంలో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఇప్పటికే చర్చించారని వివరించారు. జర్నలిస్టుల ఇంటి స్థలాల విషయంలో త్వరలోనే ముఖ్యమంత్రి ప్రకటన చేస్తారని చెప్పారు.విలేకరులు సమాచార లోపంతో హైలెట్ చేయాలనే ఉద్దేశంతో రాజకీయ నాయకుని పై, అధికారిపై వార్తలు రాయడం వల్ల ఎదుటివారి క్యారెక్టర్లు దెబ్బ తినడంతో పాటు మనోభావాలు కూడా దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు వాస్తవాలను సేకరించి వార్తలు రాయడం వల్ల విలేకరులకు మంచి పేరు వస్తుందని,



దానివల్ల సమస్యలు కూడా పరిష్కారం అవుతాయని అన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో గాని, రాష్ట్రవ్యాప్తంగా గాని జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంలోను..సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయడంలో తన వంతు పాత్ర ఉంటుందని అన్నారు. హనుమకొండలో జర్నలిస్టులకు అండదండగా ఉంటానని హామీ ఇచ్చారు.

జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. సంఘం ద్వారా వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నిజమైన జర్నలిస్టుకు అక్రిడేషన్ అవసరం లేదని, సంస్థ జారీ చేసే గుర్తింపు కార్డు ఉంటే చాలని తెలిపారు. సంఘాన్ని బలోపేతం చేయడానికి రాష్ట్ర, జిల్లా నాయకత్వం కృషి చేయాలని



పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానుగంటి రాజు మాట్లాడారు.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూటంకి ప్రభాకర్, రాష్ట్ర మహిళా కార్యదర్శి చాగంటి మంజుల, రాష్ట్ర కార్యదర్శి సూరపాక రాజు, జర్నలిస్టుల సంక్షేమ సంఘం తరపున లీగల్ అడ్వైజర్ రాచకొండ ప్రవీణ్ కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి ఆదిల్, పోశాల బిక్షపతి గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాసుల శ్రీనివాస్, వడ్లకొండ అనిల్ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు నరేష్, కిరణ్, సురాసిరాజు , బండారి రాజు, బాలాజీ నాయక్ అధిక సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# బండి సాయి భగీరథ్ సరెండర్ అయిపోయాడు కదా

## ఇంకా ఇష్యూ ఏముంది కిషన్ రెడ్డి

పోక్సో కేసు నిందితుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్ లొంగిపోయాడని ఓ వైపు.. పోలీసులు అరెస్ట్ చేశారని మరోవైపు కథనాలు హల్ చల్ చేస్తున్న విషయం తెలిసిందే. బండి సాయి భగీరథ్ ను నేనే పోలీసులకు అప్పగించాను. ముందస్తు బెయిల్ విచారణ గురువారానికి వాయిదా పడడంతో, బండి సంజయ్ ఆదేశాల మేరకు బండి సాయి భగీరథ్‌ను నేనే సైబరాబాద్ పోలీసులకు అప్పగించానని బండి తరపు న్యాయవాది కరుణ సాగర్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే



సాయి భగీరథ్ ను పోలీసులు అరెస్ట్ చేయలేదని.. బండి సంజయ్ ఆదేశాల మేరకు లొంగిపోయాడని కేంద్రమంత్రి జీ కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మరోసారి స్పష్టం చేస్తున్నాయి. ప్రెస్ మీట్‌లో ఓ రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు కిషన్ రెడ్డి బదులిస్తూ.. బండి సా యి భగీరథ్ సరెండర్ అయిపోయాడు కదా .. ఇంకా ఇష్యూ ఏముంది అని అన్నారు కిషన్ రెడ్డి. ఈ కామెంట్స్‌తో పోలీసు ల వాదన వాస్తవం కాదని తేటతెల్లమైందనడంలో ఎలాంటి సందేహం లేదు.కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. స్టేట్ గవర్నమెంట్ పోలీస్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పోలీస్ కానీ వ్యవస్థ కా నీ వేరుగా ఉంటుంది.

# బాలాజీ నగర్‌లో బీఆర్ఎస్ బూత్ కమిటీల "నియామకం"

ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదులో భాగస్వామ్యం కావాలి

కేతిరి రాజశేఖర్, నాగబోయిన మాధవి

జనోదయ : వరంగల్ ప్రతినిధి

14వ డివిజన్ బాలాజీ నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీల ఏర్పాటు కార్యక్రమం నిర్వహించారు. పత్రి సుభాష్, పత్రి రాజాపోషాలు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో బూత్ నెంబర్ 117, 118 బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ఇన్చార్జిలుగా కేతిరి రాజశేఖర్, నాగబోయిన మాధవి పాల్గొన్నారు. బూత్‌కు చొప్పున పార్టీలో యాక్టివ్‌గా ఉన్న నలుగురిని బూత్ కన్వీనర్లుగా నియమించారు. 1) పస్తం అనిల్, 2) పస్తం గణేష్, 3) పస్తం రాజేష్, 4) ముత్యాల అనిల్‌లను కన్వీనర్లుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పత్రి సుభాష్, పత్రి రాజపోషలు, పస్తం నర్సింగం, పస్తం యాదగిరి, పస్తం రవి ప్రసాద్,



గంధం కిషోర్, పత్రి పాపయ్య, మండల కృష్ణ, పత్రి పరమేశ్వర్, గంధం లోకేష్, పత్రి వినోద్ కుమార్, పత్రి వీరేశం, పస్తం రాజేష్, మోటం సింహాచలం, పస్తం కుమార్, పత్రి సురేష్ తదితరులు పాల్గొన్నారు. బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కమిటీలు వేస్తున్నామని, ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదులో భాగస్వామ్యం కావాలని ఇన్చార్జిలు కేతిరి రాజశేఖర్, నాగబోయిన మాధవి పిలుపునిచ్చారు.

# ఈనెల 25న కోటి ఆఫీస్ వద్ద మహాధర్నా

-ఎస్పీఎస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కుర్రి సైదయ్య

-"హలో కార్మిక - చలో కోటి"నినాదంతో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పిలుపు

జనోదయ : వరంగల్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న 17,800 మంది శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 25న హైదరాబాద్ కోటిలోని డీఎంఈ ఆఫీస్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు ఎస్పీఎస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కుర్రి సైదయ్య ప్రకటించారు. ఆదివారం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌లో శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ, సూపర్‌వైజర్ మెడికల్ అండ్ హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ తరపున రాష్ట్ర సహాయ కార్యదర్శి గొర్రె నాగరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు కుర్రి సైదయ్య మాట్లాడుతూ..33 జిల్లాల్లో 20-25 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులు చాలీచాలని జీతాలతో ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బెడ్ సైడ్ కార్మికులుగా సేవలందిస్తున్న తమపై కాంట్రాక్టర్లు దళారీ వ్యవస్థ నడుపుతూ పొట్ట కొడుతున్నారని ఆరోపించారు. లేక డిమాండ్లు 1. 2022 జీవో నెం.60 ప్రకారం ?15,600 వేతనం ఉండగా, కట్ పోగా ?12,093 ఇవ్వాలి. కానీ 90% హాస్పిటళ్లలో ?9,000,10,000,11,000 మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. 2. కార్మికుల వేతనంలోనే డబ్బులు కట్ చేసి డబుల్ జూఖీ రూపంలో మళ్లీ వేస్తున్నారని ఆరోపించారు. 3. ప్రభుత్వం ప్రకటించిన నెలకు 4





సెలవులకు కూడా జీతాలు కట్ చేస్తున్నారని వాపోయారు. 4. దళారీ కాంట్రాక్ట్ వ్యవస్థ నుంచి విముక్తి కలిగించి కార్మికులందరినీ లో చేర్చాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్న బోస్క నరేష్ డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా కమిటీ ఎన్నిక అనంతరం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కార్మికులు సమావేశమై జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా గొర్రెనాగరాజు, అధ్యక్షులుగా ఎన్.విజయ్, ఉపాధ్యక్షులుగా రాజేష్, అరుణ్ కుమార్, బిక్షపతి, సహాయ కార్యదర్శులుగా ఏ. లక్ష్మణ్, ఏ.ఆనందం, వి.శ్రీనివాస్, కమల, కోశాధికారిగా పవన్, రాజవీరు, ఏ.లలిత ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు మాతంగి అనిల్ కుమార్, వైనాల రవి, జనగామ జిల్లా అధ్యక్షులు రఘు, ప్రధాన కార్యదర్శి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ సంక్షేమ సంఘంజె ఎస్ ఎస్ )

## ములుగు జిల్లా అధ్యక్షులుగా గాదె రమేష్




జనోదయ : ములుగు

హనుమకొండ లోని ఆదర్శ లా కాలేజీ జరిగిన జె ఎస్ ఎస్ రాష్ట్ర ప్రథమ సదస్సు లో గాదె రమేష్ ను ములుగు జిల్లా జె ఎస్ ఎస్ అధ్యక్షులు గా జె ఎస్ ఎస్ జాతీయ అధ్యక్షులు మనసాని కృష్ణా రెడ్డి ఆదేశాలా అనుసారం రాష్ట్ర అధ్యక్షులు టి శ్రీనివాస్, గాదె రమేష్ ములుగు జిల్లా అధ్యక్షులు గా ప్రకటించారు. ఈ సందర్భంగా గాదె రమేష్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ప్రధాన కార్యదర్శిగా అనిల్, ఉపాధ్యక్షులు కె సురేష్, కోశాధికారి రాజేందర్, కార్యదర్శి

సునీల్‌ఆర్ట్ ఆఫ్ గివింగ్ సంస్థ ఆధ్వర్యంలో

## వాలీబాల్స్ కిట్స్ అందజేత



జానోదయ : గోదావరిఖని, మే 17

ఆర్ట్ ఆఫ్ గివింగ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖని స్టేడియంలో క్రీడాకారులకు 4 వాలీబాల్ కిట్లను అందజేశారు. పంచుకోవటంలో ఉన్న గొప్పతనాన్ని చాటి చెప్పే దిశగా సాగే ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ...ప్రొఫెసర్ అచ్యుత సామంత 2013 లో స్థాపించిన ఈ సంస్థ మన దేశంతో పాటుగా దాదాపు 200 దేశాల్లో ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ నెల 11 నుంచి 17 తేదీ వరకు దేశ విదేశాల్లో కూడ ఇలాగే వాలీబాల్ కిట్స్ పంపిణీ కార్యక్రమాలను జరుపుకుంటోందని తెలిపారు. ఆర్ట్ ఆఫ్ గివింగ్ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ దుబాసి మల్లేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగింది. ఈ కార్యక్రమంలో కోచ్ వెంకట్రావు, సత్యనారాయణ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# జె ఎస్ ఎస్(జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం) రాష్ట్ర ప్రథమ సదస్సు

హాజరైన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

జె ఎస్ ఎస్ జాతీయ అధ్యక్షులు మనసాని కృష్ణా రెడ్డి

జనోదయ, హనుమకొండ,మే 17:

హనుమకొండలోని ఆదర్శ లా కాలేజి లో జె ఎస్ ఎస్ రాష్ట్ర ప్రథమ సదస్సు రాష్ట్ర అధ్యక్షులు టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వారుమాట్లాడుతూ వార్తల్లో విశ్వస నియతి ఉండాలని, నిజానిజాలను పరిశీలించిన మీదట వార్తలు వ్రాయాలని అభిప్రాయ పడ్డారు. జె ఎస్ ఎస్ జాతీయ అధ్యక్షులు మనసాని కృష్ణా రెడ్డి మాట్లాడుతూ సంఘంలో పని చేసే సభ్యులను కంటికి రెప్పలా కాపాడుకొంటానని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మె




ల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జాతీయ అధ్యక్షులు ఎం కృష్ణా రెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు టి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కానుగంటి రాజు,ఉపాధ్యక్షులు నూటెంకి ప్రభాకర్, రాష్ట్ర ఈ సీ నెంబర్ సోరుపాక రాజు, కె నరేష్, సాగంటి మంజుల,కె కిరణ్, ఎం డి అదిల్, పి బి గౌడ్, కె శ్రీనివాస్, వి అనిల్, కె శంకర్, గాదె రమేష్ పాల్గొన్నారు

# కళ్ళకల్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా విద్య విజయోత్సవ దినోత్సవం

ముఖ్యఅతిథిగా సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్

జనోదయ : మనోహరాబాద్

మనోహరాబాద్ మండలంలోని మేజర్గ్రామపంచాయతీ కళ్ళకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా 11-05-2026 నుండి 17-05-2026 వరకు నిర్వహిస్తున్న ఎడ్యుకేషన్ వీక్ కార్యక్రమంలో చివరి రోజును ఆదివారం"విద్యా విజయోత్సవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు,ఈ సందర్భంగా ఎస్ఎస్సీ పరీక్షల్లో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులనుప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఏపీసీ సభ్యులు ఘనంగా సన్మానించారు. మొత్తం 11 మంది విద్యార్థులు అరుదైన ఘనత సాధించారు.వారిలో కవల సోదరీమణులు కుమారి సృజన 557 మార్కులతో మొదటి స్థానం,కుమారి సంజన 549 మార్కులతో రెండవ స్థానం సాధించి పాఠశాలకు విశేష కీర్తి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజు గౌడ్,ఉపసర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్,వార్డు సభ్యులు కనిగిరి అనసూయ కృష్ణ,బంటు కవిత శ్రీశైలం,నవీన సత్యనారాయణ,సురేష్,ఏపీసీ చైర్పర్సన్ ఖైరున్నిసా లు హాజరై విద్యార్థులను సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే కుటుంబానికి చెందిన కవల సోదరీమణులు పాఠశాలలో మొదటి రెండు స్థానాలు సాధించడం ఎంతో ఆశ్చర్యం,ఆనందాన్ని కలిగించిందన్నారు.పాఠశాల పునఃప్రారంభ దినోత్సవాన్ని ఈ సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహిస్తామని, పాఠశాల ఆవరణను వివాహ వేడుకలా అలంకరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం జూలై 2026లో పదవీ విరమణ పొందనున్న గణిత ఉపాధ్యాయులు ఎం.నాగిరెడ్డి నిప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. 13 సంవత్సరాలకు పైగా అదే పాఠశాలలో అంకితభావంతో సేవలను అందించారని పేర్కొన్నారు.అలాగే ఈ నెలలో బదిలీపై వెళ్తున్న ఆఫీస్ సబార్డినేట్ రాకేష్ ని కూడా ఘనంగా సన్మానించారు.వీరిద్దరూ పాఠశాలకు 100 శాతం ఎస్ఎస్సీ ఫలితాలు సాధించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.అనంతరం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎం.హరికృష్ణ మాట్లాడుతూ,420 కు పైగా విద్యార్థుల బలం కలిగి పీఎం శ్రీ గుర్తింపు పొందిన పాఠశాల అయినప్పటికీ, ఇప్పటివరకు జూనియర్ అసిస్టెంట్ మరియు రికార్డ్ అసిస్టెంట్ పోస్టులు మంజూరు కాలేదని తెలిపారు.ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి 2026-27 విద్యా సంవత్సరంలో ఆ పోస్టులను మంజూరు చేసి భర్తీ చేయించేలా కృషి చేయాలని ప్రజాప్రతినిధులను కోరారు.దీనికి స్పందించిన సర్పంచ్ సంబంధిత అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు..





# త్వరితగతిన ధాన్యం తరలించాలి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## అన్ లోడింగ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

జనోదయ : ఎల్లారెడ్డిపేట

కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం రాశులు ఆదివారం పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలని, మిల్లులకు తరలించాలని సూచించారు. మిల్లర్లు హమాలీల సంఖ్య ను పెంచి వెంట వెంటనే ధాన్యం అన్ లోడింగ్ చేయాలని ఆదేశించారు.లారీల ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాల సంఖ్య పెంచాలని,ధాన్యానికి అనుగుణంగా సమకూర్చాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. టార్పాలిన్లు అందుబాటులో పెట్టాలని సూచించారు. ధాన్యం తడవకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ లోని ఏఎంసీ గోదాములో ధాన్యం అన్ లోడింగ్ చేస్తుండగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఏ ఏ మండలాల నుంచి ధాన్యం వస్తుందో ఆరా తీశారు. హమాలీల సంఖ్యను పెంచి.. వెంట వెంటనే ధాన్యం అన్ లోడింగ్ చేయించాలని ఆదేశించారు.ఈ తనిఖీలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ,జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు,మేనేజర్ నరసింహ,జిల్లా సహకార అధికారి రామకృష్ణ,తహసీల్దార్ సుజాత, తదితరులు పాల్గొన్నారు.





## రహదారి నిర్మాణ పనులలో ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలి





జనోదయ : చిగురుమామిడి

కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. హుస్నాబాద్,కొండాపూర్,సుందరగిరి చిగురుమామిడి గ్రామాల వరకు రహదారి నిర్మాణ పనులు ప్రస్తుతం జరుగుతుండగా పాత రహదారి కల్వర్టులను మార్గ మధ్యలో నుండి తీసివేయకుండా అలాగే ఉంచుతూ రోడ్డు నిర్మాణ పనులను నిర్వహిస్తున్నారు.దీంతో దగ్గరకు వచ్చే వరకు అవ్వి ఏర్పడం లేదు పైగా విద్యుత్ స్తంభాలను విద్యుత్ శాఖ సిబ్బంది రోడ్డు పక్కనే వేసి కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులను లేదా రేడియం స్టిక్కర్ గుర్తులను వాహనదారులకు ఏర్పడే విధంగా ఏర్పాటు చేయకపోవడంతో రోడ్డు ప్రమాదాలు ఎప్పుడు ఎలా సంభవిస్తాయోనని వాహనదారులు,ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికైన సంబధిత ఆర్అండ్ బి,పోలీసు శాఖ అధికారులు రహదారి నిర్మాణ పనులు జరుగుతుండగా ప్రమాద హెచ్చరికలను ఏర్పాటు చేయించాలని వాహనదారులు ప్రయాణికులు కోరుతున్నారు.

## నారాయణపురంలో ప్రమాదంకరంగా ఉన్న వైర్లను వెంటనే సరి చేయాలి

జనోదయ : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట నారాయణపురం గ్రామంలో.మండలంలో ప్రమాదకరంగా మారిన నారాయణపురం త్రిపిస్ వైర్లు లూజు కలెక్షన్లతో కిందికి వేలాడుతున్నాయి ప్రమాదాలు జరిగిన తర్వాత బాధపడితే లాభం లేదు వెంటనే సంబంధించిన అధికారులు ఏవి వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోగలరు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి గొర్రెలు మేకలు బర్లు నేతలకు పోయే ప్రమాదం ఉంది ప్రమాదవశాత్తుగా చనిపోతే లక్షల నష్టం జరుగుతుంది కావున వెంటనే ఎలక్ట్రికల్ లైన్మెన్లు స్పందించి వెంటనే వైర్లను క్లియర్ చేయగలరని రైతులు కోరుకుంటున్నారు.

